16079601

సకల సద్గుణములు చక్కగా లేకున్న
వాడు నరుడు కాదు వాస్తవముగ
బాల బాలికల సుగుణములే భారతీయ
సంపద యని మీరు హృదయమున చింతింపరయ్య

విద్యార్థులారా

భారతీయ సంస్కృతి యందు అనంత కాలము నుండి ధూపదీప నైవేద్యాదులతో దైవమును ఆరాధిస్తూ ఆనందిస్తూ జీవితము గడుపుతూ వచ్చింది. దురదృష్ట వశాత్తు ఈనాటి బాలబాలికలు ఇట్టి షోడశోప చారములు విస్మరించి కేవలము ఒక నామమునే ఆధారము చేసుకొని తన జీవితములో ఏదో తృప్తి పొందించుకుంటున్నామని భ్రమిస్తున్నారు. ఏది ముందు ఏది వెనుక అనే విచక్షణా జ్ఞానము కోల్పోయి ఈనాటి విద్యార్థులు తమ తమ కర్తవ్యములను కొంతవెడ మార్గము పట్టించుకుంటున్నారు. భారతీయ సాంప్రదాయమునందు భుజించుటకు పూర్వము భగవంతునకు అర్పితము చేసి ప్రాణాయస్వాహా, అపానాయస్వాహా, వ్యానాయస్వాహా, ఉదానాయస్వాహా అని ఐదు పర్యాయములు భగవంతునికి అర్పితము చేసి అర్పితమైన భోజనము ప్రసాదముగా స్వీకరించేవారు. దీనికి మూల కారణము సద్గుణములు, సదాచారములు, సదాలోచనలు, సచ్చింతనలు, సత్క్రియలు. భగవంతునికి అర్పితము గావించే సమయములో చక్కని పరిశుద్ధమైన ఆకు తెచ్చి ఆకులో వండిన మధురమైన పదార్థములనుంచి భగవంతునికి అర్పితము చేసేవారు. అర్పితము చేయుటకు పూర్వము పాత్రశుద్ధి, పాకశుద్ధి పదార్థశుద్ధి లేకుండవచ్చును. ఈ పాత్రశుద్ధి, పాకశుద్ధి, పదార్థశుద్ధి మనము విచారించుటము చాలా కష్టతరమైన విషయము.

బ్రహ్మార్పణం బ్రహ్మహవిర్ బ్రహ్మాగ్నౌ బ్రహ్మణాహుతం
బ్రహ్మైవ తేన గన్తవ్యం బ్రహ్మకర్మ సమాధినా.

అంతయు బ్రహ్మార్పణముగా భావించినప్పుడు అది ప్రసాదముగా రూపొందుతుంది. పూర్వము మధురమైన పదార్థములలో కూడిన భోజనముగా ఉండేది. భగవంతునికి అర్పితము గావించిన తరువాత ప్రసాదముగా మారిపోతుంది. ఇట్టి పవిత్రమైన ప్రసాదము ఎవరు భుజించినా దోషము ఉండదు.

అయితే ఈనాటి కాలాను గుణ్యంగా ఎట్టి ప్రసాదమును, ఎవరి ప్రసాదము

ఎవరికి అందిస్తున్నారు ? మానవుని హృదయమునందు వుండిన సద్గుణములు, సదాచారములు, సత్ప్రవర్తనలు, సచ్చింతనలు ఇలాంటి వన్నీ దేహమనే అరటాకులో వడ్డిస్తున్నాము. దీనిని ఎవరికి మొదలు నైవేద్యము చేస్తున్నాము ? దుర్గుణములు, దురాలోచనలు, క్రోధము, ద్వేషము, అసూయ ఇత్యాది రాక్షసుల కర్పితము చేసి తదుపరి రాక్షస ప్రసాదమును భగవంతుని కందిస్తున్నాము ఇలాంటి రాక్షసుల కర్పితము చేసి రాక్షసులు చక్కగా భుజించిన తరువాత మిగిలిన ప్రసాదమును భగవంతునికి అర్పితము చేస్తున్నాము. ఇదే యీనాటి ఆధునిక యుగములో అనేక అశాంతులను సరిగ్గా కష్టనష్టములను విచారములను లోనై జీవితము గడుపుతున్నారు. దుర్గుణములకు అర్పితము చేయకూడదు. దుర్గుణములు దూరముచేసి మొట్టమొదట సద్గుణములను అర్పితము చేయాలి. ఓ దైవమా! నా హృదయ స్థాయి యందున్న దైవమా! నా ప్రేమ స్వరూపమైన దైవమా! నా సర్వస్వరూపమైన దైవమా! దయామయుడైన దైవమా! ఇదిగో నా గుణములనే పంచ భక్ష్య పరమాన్నమును నీకు అర్పితము చేస్తున్నాను.

ఈ లేత వయస్సు చాలా విలువైనది మధురమైన ఫలము వంటిది. ఇటువంటి మధురమైన మనో ఫలమును హృదయ ఫలమును భగవంతునికి అర్పితము చేయాలి. ఎప్పుడో అన్నివిధముల శరీరము కూలిన తరువాత, ఇంద్రియముల పటుత్వము తగ్గిన తరువాత, మనోభావములు పెంచుకున్న తరువాత వృద్ధాప్యమునందు భగవంతుని పూజ చేస్తానంటే సాధ్యము కాదు. start early, drive slowly, reach safely. ఈ లేతవయస్సునందే భగవత్ప్రార్థన సరైన రీతిలో ప్రారంభించాలి. శరీర, మానసిక, ఆధ్యాత్మిక శక్తులు మంచి పటుత్వముగా ఉండినప్పుడే మరి పవిత్రమైన కార్యములో ప్రవేశించకుండిన ఇంక ఎప్పుడు పరమపవిత్రమైన కార్యములో ప్రవేశిస్తారు. ఈ ఇంద్రియములు పటుత్వము కూలిన తరువాత ఏమి చేయగలరు ?

పదపదమంచు కింకరులు పాశము లాగెడువేళ
బంధువుల్ దబదబమంచు బైలుపెట్టుటిక లాభము
లేదనువేళ ఆలు బిడ్డలు లబలబ యేడ్చువేళ
తరమా హరినామము నోట పల్కగన్.

అప్పుడు సాధ్యమవుతుందా. కాదు కాదు. ఈ వయస్సునందే ఈ పటుత్వమునందే ఈ ఇంద్రియశక్తి ఉండినప్పుడే దైవాన్ని మనసారా, తనివితీరా స్మరించి తరించి అనుభవించటం అత్యవసరము. అట్లు లేక

16079603

ముసలి తేవు కను ముసకలు మోమున
ముడతలు బడి తల నెరసినగా
ముసలి కోతి యని పసివారలు నిన్
ముసి ముసి నవ్వగ కసరు కానిదే
థై థై థై థై థై బొమ్మా
దీని తమాషా చూడర మాయ బొమ్మా.

అప్పుడేమి చేయగలవు. ఈ వయస్సునందు దృఢమైన శరీరము, ఘనమైన ఇంద్రియములు పూర్ణ విశ్వాసము తో కూడిన మనస్సు ఇవన్ని గట్టిగా ఉండినప్పుడే దైవమునకు ఈ మనో పుష్పము అర్పితము చేయాలి. అట్టి మధురమైన సహృదయమును భగవంతునికి అర్పితము చేయాలి. ఇదే చేయవలసిన నైవేద్యము. కాని యీనాడట్టి నైవేద్యము చేయుటం లేదు. ఇంద్రియములతో అనుభవించిన తరువాత ఇష్టములేక మిగిలిన పదార్థములను భగవంతునికి అర్పితము చేయటం. గాలికి పోయిన పేలపిండి కృష్ణార్పణం అన్నాడట. ఇంద్రియ శక్తి గాలిపోయిన తరువాత, ఇంద్రియశక్తి బలహీనమైన తరువాత నీవు ఏమి యిస్తావు భగవంతునికి. ఇలాంటి ఇంద్రియశక్తి మనోశక్తి బుద్ధిశక్తి జ్ఞానశక్తి అన్నీ ఉండినప్పుడే భగవంతునికి సరైన సేవలు చేయాలి. ఇలాంటి సుసమయమునందే మీశక్తులు కల్పయిన ఏమి భగవదర్పితమునకు

విద్యార్థులారా మొట్టమొదట ఈ వయస్సు దివ్యమైనది. నవ్యమైనది. పవిత్రమైన వయస్సుగా మీరు భావించాలి. వృద్ధాప్యము వచ్చిన తరువాత ఏమాత్రము ప్రవేశించదు. మానవుడు మొట్టమొదట నాలుగు కాళ్లతో నడుస్తాడు. తరువాత మూడు కాళ్లతో నడుస్తాడు. ముందు నాలుగు కాళ్లు, చివర మూడు కాళ్లతో కాకుండా రెండు కాళ్లతో నడిచేటప్పుడే మనము దైవమును ఆరాధించాలి. నాలుగు కాళ్లు అంటే ఏమిటి? చేతులు కాళ్లతో దోగాడటం. రెండు పాదములు భూమిపై ఉంటున్నవి. దేహము పైన ఉంటున్నది. నీ జీవితము యొక్క సర్వశక్తులు రెండు పాదములపైనే ఆధారపడి ఉంటున్నది. ఒకటి సత్యము రెండవది ధర్మము. సత్యధర్మములనే పాదములపై మీరు నడిచేటప్పుడు సత్య స్వరూపుని మీరు చింతించాలి. ధర్మ స్వరూపమైన పాదములపై నిల్చినప్పుడే ధర్మ స్వరూపుని చింతించాలి. మూడవ కాలు వస్తుంది. నడవ లేడు. సత్యధర్మములు బలహీనమై పోయాయి. కర్రకూడా పట్టుకొనే ధైర్యము లేదు. అలాంటప్పుడు ఏమి చేయగలవు నీవు. మనము ఈ వయస్సును దివ్యమైన వయస్సుగా చింతించాలి. ఒక్క క్షణమైనా వ్యర్థము చేయరాదు. Time is God. Time waste is life waste. Dont waste time.

16079604

ఈనాటి బాలబాలికలు టైమును అధికముగా వ్యర్థము చేస్తున్నారు. వ్యర్థమైన మాటలతో దుర్వినియోగము చేస్తున్నారు. మంచి మాటలను ఉపయోగించటం లేదు. మంచి యోచనలకు అవకాశము ఇవ్వటంలేదు.

ఈ వయస్సులో బయటప్రపంచములోకి పోయి చూస్తే ఎంత కఠినముగా ఉంటుందో మీకు తెలియదు. ఒక్క ప్రశాంతి నిలయములోనే భజనలు పూజలు పాటలు రామ కృష్ణ గోవింద అని ఆనందముగా సద్వినియోగము చేసుకుంటున్నారు. బయటకు పోతే వారిపాటలే వేరు. అర్థరహితమైన పాటలు పాడుతుంటారు. ఏమాత్రం అర్థం కాదు. దదాదదా దదా ఏమిటిది? మనకు నోరు ఇచ్చింది దేనికోసమా? నాలుక యిచ్చిన దెందుకో తెలుసా? దైవనామము చెప్పేకోసం. అలాంటి నాలుకను మనం దుర్వినియోగం చేసుకుంటున్నాము. జయదేవుడు

జిహ్వేరసజ్ఞే మధురప్రియేత్వం సత్యం హితం త్వాం పరమం వదామి
ఆవర్ణయేథా మధురాక్షరాణి గోవింద దామోదర మాధవేతి.

జిహ్వకు నాలుగు టైటిల్స్ యిచ్చారు. రసమెరిగిన నాలుకా, మధురమైన నాలుకా, సత్యము పలికే నాలుకా హితమైన నాలుకా. ఇట్టి పవిత్రమైన నాలుకను అపవిత్రమైన మాటలలో ఎందుకు ప్రవేశ పెట్టాలి. మనము ఈనాడు నాలుకను అపవిత్రమైన పలుకులలో ప్రవేశ పెడుతున్నాము. ప్రతి విద్యార్థి మాటలను అదుపులో ఉంచుకోవాలి. పరులకు ఆనందము నందించేది, హృదయాన్ని కరిగించేది మనసును మురిపించేదిగా ఉండాలి. ఏమైనా భగవంతునిపై పాట పాడుతుంటే తమకు తామే నాస్తికుడు కాదు, యాస్తికుడు కాదు, నాస్తిక యాస్తికుడు కాదు ఎవరైనా సరే తెలియకనే తలలూపుతుంటారు.

కృష్ణా అని ఒక్కసారి అంటే వారి కష్టములన్నీ తీరిపోయినట్లు కనిపిస్తుంది.

కృష్ణా ఎందున్నావో ఏల యీటురావో
నన్నూ ఇటులేల చేతువు కృష్ణా
ఎందున్నావో ఏల ఇటు రావో
దయరాదా ఈదాసిపై కృష్ణాదయరాదా ఈదాసిపై.

రాధ ఆర్తిగా పాడుతుంటే మిగిలిన గ్రోపిక్ స్త్రీలందరు మైమరచిపోయారు. చేతులలోని కడవలు విడిచిపెట్టారు. నేను ఎందుకోసం బ్రతుకుతున్నాను.

నిలువనీడలేని బ్రతుకు నీకొరకై మోయుదాన
నిలువదురా నామనసు నీనగవులు దూరమైన

16079600

కలలోనైనా కనులకు కానరావు. ॥ని॥

ఇంత ఆరాటముతో, ఇంత ఆవేశముతో, ఇంత తాపముతో భగవంతుని ప్రార్థిస్తూ వచ్చారు ఆ హృదయమే కృష్ణుని కరగిస్తుంది. కదిలిస్తుంది. మెదిలిస్తుంది. ఈనాడు devotion ఎక్కడా లేదు deep ocean. మధురమైన భగవన్నామమును మనము స్మరిస్తూ చింతిస్తూ భజిస్తూ కాలమును సార్థకము గావించుకోవాలి. భజన దేని కోసమేర్పడింది. సామూహిక భజనల పూర్వం గురునానక్ start చేశాడు. అందరి కంఠములు ఏకము చేసి ఒక కంఠముగా దైవాన్ని ఆకర్షించటము. అనేకత్వములోని ఏకత్వమును ఆహ్వానించే నిమిత్తమై భజనలు ప్రారంభమైనవి. ఒక్కరు కాదు భగవంతుని ఆహ్వానించటము. అందరు కోరస్‌గా భగవంతుని ఆహ్వానిస్తున్నారు.

మన ప్రాచీన సంస్కృతిని కొంతవరకైనా దృష్టియందుంచుకొని ప్రతి హృదయము నుండి ఆవిర్భవించే పవిత్రమైన భావములను పరమాత్మకు అర్పితము చేయాలి. భగవంతుడు ప్రేమ స్వరూపుడు. ఆ ప్రేమను ప్రేమయే కావాలి. ప్రకాశించే చంద్రుని చూడటానికి టార్చిలైటు వేయనక్కర లేదు. హరికేన్ లాంతరు అంతకంటె అక్కర లేదు. ప్రకాశించే చంద్రుని చంద్రుని వెలుతురు ద్వారానే చూడాలి. కనుక ప్రేమ స్వరూపుని చూడాలనుకుంటే ప్రేమ ద్వారానే చూడాలి. ప్రేమను మించిన మరొక లైటు ఈ జగత్తులో లేదు. ఆ లైటు వెలిగించేది నాలుకొక్కటే.

ప్రేమయే మన తల్లి. సత్యమే మన తండ్రి. దయయే సోదరి. ఆనందమే సోదరుడు. ఇలాంటి సోదరత్వముండగా అనవసరమైన సోదరత్వము ఎందుకు పెంచుకోవాలి. ఏకత్వములో ఎంతటి గొప్పతనముంటున్నదో గుర్తుపెట్టుకోండి. ధర్మరాజు, అర్జునుడు, భీముడు నకులుడు, సహదేవుడు ఐదుగురన్నదమ్ములు. ఐదుగురు ఐకమత్యముగా నుండినప్పుడు ఎంత విజయము సాధించారు. అంతే కాదు. రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు ఐకమత్యముతో ఉన్నారు. ఐకమత్యమే విజయమును వరించింది. వాలి సుగ్రీవులు ఇద్దరు అన్నదమ్ములు వారిద్దరిలో ఐకమత్యము లేకపోవుటచే ఏమైపోయింది. సర్వనాశనమైపోయింది. కట్టకడపటికి శక్తివంతుడైన వాలి మరణించాడు. రావణ కుంభకర్ణులు అన్నదమ్ములే. ఐకమత్యము లేదు. విభీషణుడు వేరైపోయాడు. ఐకమత్యము చేత మనము ఏమైనా సాధించవచ్చు. ఐదు వేళ్ళున్నాయి. వాటిలో ఏకంగా పని చేస్తే ఏమైనా మనం చేయవచ్చు. ఒకొక్క వేలుతో ఏమీ చేయలేం.

విద్యార్థులారా మీరందరు ఐకమత్యమునకు కృషి చేయండి. అందరు ఒక సాయి సంస్థలో ఉన్నాము. అందరు సాయి ప్రేమలో పెరుగుతున్నారు. సాయి education

16079606

మీరు చదువు తున్నారు. ఇక్కడే కాదు ఎక్కడకు వెళ్ళినా అక్కడ కూడా సాయి తత్త్వమును ప్రకటించాలి. ఆచరణ రూపములో ప్రచార ప్రబోధలు చేయాలి. ఇక్కడ మీరు నేర్చుకున్న discipline, behaviour, manners మీ shadow మాదిరి రావాలి. నేను చెప్పుతూ ఉంటాను behaviour సరిగా ఉండినవాడే boy. మంచి manners ఉండినవాడే man గొప్ప duty చేసేవాడే devotee. అంతేగాని duty ప్రక్కను పెట్టి పటమును పూజిస్తుంటే భక్తి అవుతుందా। Duty is God. work is worship. మనము సోమరిపోతుల మాదిరి తయారు కాకూడదు. క్లాసుకు సంబంధించిన పాఠములు చదవాలి. మిగిలిన కాలములో పల ఆటలు ఆడాలి. పాటలు పాడాలి. స్మరణ చేయాలి. ఆనందమును అనుభవించాలి. మీరు భుజించే ఆహారము దేహమునకు ఆహారము. భజించే భజన మనస్సుకు ఆహారము. నీవు బండికి మాత్రమే మంచి పెయింట్లు వేస్తున్నావు. అలంకరిస్తున్నావు. కాని దానిని లాగే గుఱ్ఱములు లుంటున్నవి. అదే మైండ్. horse కి food పెట్టటం లేదు. అలంకరించి ఏమి ప్రయోజనము? అలంకరించిన బండి మ్యూజియంలో పెట్టవచ్చునంతే. మొట్టమొదట horse కి మంచి strength ను ఇవ్వాలి. అదే మనసుకు తగిన శక్తి. ఏమిటి? సద్గుణములు సదాలోచనలు, సచ్చింతనలు, సత్ప్రవర్తనలు. ఇలాంటి సకారముతో కూడినవి అందించాలి.

కానీ దురదృష్టవశాత్తు యుద్ధములో చేరిన అర్జునునికి నా నా అని ప్రారంభమైంది. నా అంటే ఏమిటి? వీరు నావారు. వీరు నా పినతండ్రులు. వీరు నా పుత్రులు. అందువల్లే నిరుత్సాహము పెరిగిపోయింది. కృష్ణుడు చెప్పాడు. యుద్ధమునకు పూర్వము మహా ధీరునిగా వచ్చావు. యుద్ధము వచ్చేటప్పటికి దీనుడైపోయావు. యుద్ధమునకు ముందు రథము తీసుకుపోయి మధ్యస్థానములో ఉంచాడు కృష్ణుడు. చేతులు జోడించాడు. 'ఇందరు గురు పుత్రుల మిత్రుల జంపి భరించుటెట్లో'. విలపించాడు. 'ఛీ ఛీ ఏంరా! నీవు ముందు ఎందుకు రాయబారము పంపించింది. కృష్ణుని దగ్గర చెప్పాడు.

కురుచబుద్ధులౌ కౌరవులరమర తిరిగి మన పొత్తు కోర్తురా
అగ్నిలో మల్లెపూలు వెదజల్లులీల ముష్కల పైరాల నే
హాలోక్తులు మేలా, సుకాజాల ఏల ఈ సంధిమాటలిక గోపాల
ఉత్తర దక్షిణ ధృవములు కలియునా యుద్ధము
సిద్ధమనక కాలహరణ మిక ఏలరా

అని నీవు అప్పుడు చెప్పుటము.

16079607

సంధి మాటలే వద్దు యుద్ధమునకు సిద్ధము అన్నాడు అర్జునుడు. రూపాల్ని చూచేటప్పటికి అభిమాన మమకారములు హృదయములో నాటుకొని పోయింది. ఈ అభిమాన మమకారములే మానవుని అధిక పతనము చేస్తున్నాయి. అభిమానము, మమకారము ఉండాలి. కానీ పరిమితముండాలి. ఈ వయస్సులో ఈప్రదేశములో చేరినందుకు ఈ పవిత్రమైన వాతావరణములో మీరు జీవిస్తున్నందుకు సద్గుణములు, సదాచారములు, సత్ప్రవర్తన, సచ్చింతన మీరు అభివృద్ధి పరచుకోవాలి.